సూర్య
www.suryaa.com
నిజామాబాద్ కామారెడ్డి
శుక్రవారం 17 నవంబర్ 2023 పేజీలు 8

# కాంగ్రెస్ పార్టీవి కారు కూతలు.. కరెంటు కోతలు..







### కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేస్తే అభివృద్ధిని దూరం చేసుకున్నట్టే..
### చౌట్‌పల్లి -మెట్ల చిట్టాపూర్ రోడ్డు రాష్ట్ర ప్రభుత్వ నిధులతో చేసిందే..
### కోటి లింగేశ్వర స్వామి మీద ఒట్టేసి చెబుతున్నా.. బీజేపీ కేంద్రం నిధులని అబద్దాలు చెబుతోంది...
### కమ్మర్‌పల్లి మండలంలో మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం.

నిజామాబాద్, నవంబర్ 16 (సూర్య న్యూస్)కాంగ్రెస్ పార్టీవి వట్టి మాటలు.. కరెంటు కోతలు అని రాష్ట్ర ఆర్‌అండ్ శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి విమర్శించారు. గురువారం బాల్కొండ నియోజకవర్గం కమ్మర్‌పల్లి మండలంలోని చౌట్‌పల్లి, బషీరాబాద్‌లో ఎంపీ కేఆర్ సురేశ్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీకి కరెంటు కోతల చరిత్రనే తప్ప రైతు కడుపు నిండా కరెంటు ఇచ్చిన చరిత్ర లేదన్నారు. తెలంగాణలో అధికారంలో ఉన్నప్పుడు సరిపడా కరెంటు ఇవ్వని కాంగ్రెస్ పార్టీ ఇప్పుడ కర్ణాటకలో అధికారంలోకి వచ్చి ఐదు గంటల కరెంటును కూడా సరిగ్గా ఇవ్వలేకపోతున్న కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే తెలంగాణలో కరెంటు పరిస్థితి ఏమవుతుంతో ఆలోచించాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో వ్యవసాయానికి కరెంటు ఇచ్చి ప్రోత్సహించడం లేదన్నారు. మహారాష్ట్రలో వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్ కోసం లక్షా ఎనభై వేల రూపాయల డీడీ చెల్లించాల్సి ఉంటుందన్నారు. అదే తెలంగాణలో అయితే ఆరు వేల రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నామన్నారు. వ్యవసాయానికి విద్యుత్తును వాడుకుంటే మహారాష్ట్రలో బిల్లు కట్టాలని, తెలంగాణలో బిల్లు కట్టే అవసరమే లేకుండా కేసీఆర్ కరెంటు ఇస్తున్న సంగతి మరిచిపోవద్దన్నారు. పనిచేసేవారికి ఓటు వేపి ప్రోత్సహించాలన్నారు. ప్రజల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యేలకు పనిచేయకపోతే ఓడగొడతారనే భయంతో పాటు పనిచేస్తే ఓటు వేసి గెలిపిస్తారని భరోసా కూడా ఉండాలన్నారు. మళ్లీ మూడోసారి అధికారంలోకి రాగానే కొత్త బీడీ పీఎఫ్ వచ్చిన వారికి బీడీ పింఛన్ ఇస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. మిగిలిన వారందరికీ కొత్త రేషన్ కార్డులు ఇస్తామన్నారు. రుణమాఫీ పై ప్రతిపక్షాలు చేసే దుష్ప్రచారాన్ని నమ్మవద్దని కోరారు. ప్రతిరైతుకు రుణమాఫీ జరిగి తీరుతుందని, ఇందుకు తనది,ఎంపీ సురేశ్‌రెడ్డిది జిమ్మేదార్ అని హామీ ఇచ్చారు. చౌట్‌పల్లి, తన సొంత గ్రామం లాంటిదన్నారు. తన మేనత్తను ఇదే ఊరికి ఇచ్చామన్నారు. చౌట్‌పల్లిని రూ. 60.36 కోట్లతో అభివృద్ధిని అందించాన్నామన్నారు. సబ్‌స్టేషన్, గోదాం నిర్మించామన్నారు. చెరువుల మరమ్మతులకు నిధులు మంజూరు చేయించామన్నారు. బషీరాబాద్‌లో మాటు కాలువ గండ్లు పడుతున్న చోట సీసీ లైనింగ్ వేయిస్తానని హామీ ఇచ్చారు. గట్టు పొడిచిన వాగు ప్రాజెక్టు, హన్మంత్‌రెడ్డి ఎత్తిపోతల నీళ్లు బషీరాబాద్‌కు పరిపూర్ణంగా అందేలా చేసి రెండు పంటలు పండేలా చేసే బాధ్యత తనది అన్నారు. తనకంటే ముందు పనిచేసిన వారు, బీఆరెస్ కంటే ముందు ఉన్న పార్టీలు ఈ గ్రామాల్లో ఇలాంటి అభివృద్ధి ఎందుకు అందించలేదో ఆలోచించాలని కోరారు. అభివృద్ధి కళ్ల ముందే ఉందన్నారు. సబ్ స్టేషన్లు మంజూరి చేయించి రెండు గ్రామాల యాభై ఏండ్ల కల నెరవేర్చానన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఎంపీ కేఆర్ సురేశ్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రశాంత్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించి గెలిపించుకుందామన్నారు. ఎంతో అభివృద్ధిని అందించిన మంత్రి ప్రశాంత్‌రెడ్డికి మన దగ్గరకు

మిగతా 2వ పేజీ లో...

## అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ బాన్సువాడ



### ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ చైర్మెన్ పోచారం భాస్కర్‌రెడ్డి

బాన్సువాడ ప్రతినిధి, నవంబర్ 16(సూర్య మేజర్‌న్యూస్): అభివృద్ధి కి కేరాఫ్ బాన్సువాడగా మారిందని ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డిసిసిబి చైర్మెన్ పోచారం భాస్కర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత, బాన్సువాడ నియోజకవర్గం అభివృద్ధి పథంలో శరవేగంతో దూసుకుపోయిందని, అదేవిధంగా బాన్సువాడ పట్టణం అభివృద్ధిలో ముందంజలో ఉందన్నారు. గురువారం ఆయన బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బాన్సువాడ పట్టణ పరిధిలో చేసిన అభివృద్ధి పనులను, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను భాస్కర్ రెడ్డి ప్రజలకు వివరించారు. బాన్సువాడ మున్సిపాలిటిలో గత 10 సంవత్సరాలుగా జరిగిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. రూ.40 కోట్లతో బాన్సువాడ ప్రధాన రహదారి అభివృద్ధి, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసామన్నారు. రూ.100 కోట్లతో పట్టణంలో సి.సి. రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణం, రూ. 15 కోట్లతో మంజీర నదిపై చింతల నాగారం వద్ద చెక్ డ్యామ్ నిర్మాణం, రూ. 8 కోట్లతో పెద్ద వాగుపై రెండు ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం, రూ. 2.50 కోట్లతో తాడ్కోల్ రోడ్డు విస్తరణ పనులు చేపట్టమన్నారు. రూ.52 కోట్లతో అమృత పథకం ద్వారా త్రాగునీటి సరఫరా మెరుగుదలకు నిధులు మంజూరు అయ్యా అని త్వరలోనే పనులు ప్రారంభమైస్తామన్నారు. ప్రమాదాలు నివారించడానికి పట్టణంలో నూతనంగా ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థ ఏర్పాటు

మిగతా 2వ పేజీ లో...

## మాకు మద్దతిస్తే మిమ్మల్ని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటాం ..




### రిటైర్డ్ ఉద్యోగులతో షబ్బీర్ అలీ..

నిజామాబాద్, నవంబర్ 16 (సూర్య న్యూస్) నిజామాబాద్‌లోని ఖలీల్‌వాడిలోని ఓల్డ్ కార్యాలయంలో రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ సమావేశం లో



పాల్గొని వారి మద్దతు కోరిన నిజామాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మహమ్మద్ అలీ షబ్బీర్ ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీది–ఉద్యోగులది పేగుబంధం లాంటిదని దాన్ని అలాగే కాంగ్రెస్ పార్టీని

మిగతా 2వ పేజీ లో...

## కాంగ్రెస్ పార్టీవి కారు కూతలు.. కరెంటు కోతలు..

వచ్చి ఓటు అడిగే నైతిక హక్కు, సతా ఉన్నాయన్నారు. గ్రామంలోని కోటి లింగేశ్వరస్వామి, లక్ష్మీ నారాయణుడి ఆశీస్సులు ప్రశాంత్‌రెడ్డికి ఉన్నాయన్నారు. సీఎం కేసీఆర్ ఆ మూలన కామారెడ్డి నుంచి గెలిచి సీఎంగా ఉంటే .. ఆయన ప్రియ శిష్యుడు ఈ మూలన బాల్కొండ నుంచి మంత్రిగా ఉంటే జిల్లాకు ఎంతో మజ్‌బూత్ ఉంటుందన్నారు. అనేక పార్టీలు వస్తాయి పోతాయి.. పనిచేసిన పార్టీని అభ్యర్థినే గెలిపించుకుందామన్నారు. తెలంగాణ ప్రజల కోసం త్యాగాలు చేసిన ఏకైక నాయకుడు సీఎం కేసీఆరేనన్నారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కేసీఆర్‌ను వేటాడేందుకు వచ్చిన వేటగాడినని మాట్లాడటం హాస్యాస్పదం అన్నారు. తెలంగాణకు సైనికుడిగా ఉన్న కేసీఆర్‌ను కొడితే ఒక్కరు కూడా ఊరుకోరని గుర్తించుకోవాలన్నారు. రేవంత్‌రెడ్డి వేటకు వచ్చిన తుపాకీ రామన్న అని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో మహిళలు, యువకులు బోనాలు, బైక్ ర్యాలీలతో ఘన స్వాగతం పలికారు. యాదవులు గొర్రెపిల్లను, గంగపుత్రులు చేపలను, చేపబుట్టలను మంత్రికి బహుమానంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు..

# అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ బాన్సువాడ

చేసామన్నారు. రూ.3 కోట్లతో స్టేడియం నిర్మాణం, రూ.2 కోట్లతో అధునాతన దోబి ఘాట్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించమన్నారు. రూ.20 కోట్లతో 100 పడకల మాతా శిశు ఆసుపత్రి ఏర్పాటు. రూ.37.50 కోట్లతో ఏరియా ఆసుపత్రి నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించామన్నారు. 70 ఎకరాల స్థలంలో విస్తరించి ఉన్న సంగమేశ్వర కాలనీలో కోట్లాది రూపాయలతో మౌళిక వసతుల అభివృద్ధి కృషి చేస్తామన్నారు. 33 ఎకరాలలో నిర్మించిన పి.ఎస్.ఆర్. బీడి వర్కర్స్ కాలనీలో కోట్లాది రూపాయలతో మౌళిక వసతుల అభివృద్ధి. ౖ కోట్లాది రూపాయలతో అంగన్వాడీలు, పాఠశాలలు, కళాశాళల భవనాలు నిర్మాణం. రూ. 17 కోట్లతో ఆటోనగర్ ఏర్పాటుకు నిధులు మంజూరు.
రూ. 1.10 కోట్లతో హనుమాన్ వ్యాయామశాల ప్రాంగణం నిర్మాణం. రూ. 1 కోటితో వ్యవసాయ శాఖ కాంప్లెక్స్ మరియు రైతు బంధు కార్యాలయం నిర్మాణం. రూ. 1 కోటితో పి.ఎ.సి.ఎస్. కార్యాలయం మరియు గోడౌన్ నిర్మాణం. ౖ రూ. 40 లక్షలతో నూతన లైబ్రరీ నిర్మాణం. మున్సిపాలిటి పరిధిలో మొత్తం 2,400 డబుల్ బెడ్రూం ఇళ్ళు మంజూరు. ఇందులో 1000 ఇళ్ళతో కె.సి.ఆర్. నగర్ %డ% పి.ఎస్.ఆర్. కాలనీ నిర్మాణం (తాడ్కోల్). ౖ పాత బాన్సువాడ దళితవాడలో 200 డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణం. ౖ ఇస్లాంపురలో 40 బెడ్రూం ఇండ్ల నిర్మాణం. స్వంత స్థలాలు ఉన్న వారికి వారి స్థలంలో 1200 డబుల్ బెడ్రూమ్ ఇండ్లు మంజూరు, స్వంతంగా కట్టుకున్న లబ్ధిదారులు. ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండడానికి రెండు బస్తీ దవాఖానాలు ఏర్పాటు. ౖ ప్రమాదాలు నివారించడానికి కొత్తగా వారాంతపు సంత (అంగడి) ఏర్పాటు. కోట్లాది రూపాయలతో మందిరాలు, ఆలయాలు నిర్మాణం. మజీదులు, దర్గాలు, ఈద్గాల నిర్మాణానికి, మరమ్మత్తులకు కోట్లాది రూపాయలు మంజూరు. చర్చీల నిర్మాణానికి నిధుల మంజూరు. పేదలు తక్కువ ఖర్చుతో శుభాకార్యాలు చేసుకోవడానికి కోట్లాది రూపాయలతో కళ్యాణ మండపాలు, షాదీఖానాలు నిర్మాణం. కోట్లాది రూపాయలతో అన్ని వర్గాలకు ఆత్మీయ భవనాలు. వేలాది మందికి అందుతున్న ఆసరా పెన్షన్లు. వందలాది మంది ఆడబిడ్డల పెళ్ళికి కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్‌ల ద్వారా నగదు సహాయం అందుతుందన్నారు. వృద్ధులకు, ఒంటరి మహిళలకు ఆసరా పెన్షన్లు 2016 రూపాయలు వస్తున్నాయి. కేసీఆర్ ప్రకటించిన కొత్త మేనిఫెస్టో ప్రకారం పెన్షన్ 5016 రూపాయలు వస్తాయని, రేషన్ కార్డుపై సన్న బియ్యం పంపిణీ అందుతాయి. రూ. 400 లకే గ్యాస్ సిలిండర్ లభిస్తుందన్నారు. భవిష్యత్తు లో బాన్సువాడ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకు ఓటు వేసి శ్రీనివాస్ రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## మాకు మద్దతిస్తే మిమ్మల్ని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటాం ..

గెలిపించుకొని పదిలంగా ఉంచుకుందా మని అన్నారు.
మీ సమస్యలు అన్నింటి సంపూర్ణ అవగాహన ఉన్న వ్యక్తి నీ కాబట్టి
మిమ్మల్ని కడుపులో పెట్టుకుని కాపాడుకుంటామని అన్నారు. మీ
న్యాయమైన డిమాండ్లను అన్నింటిని కాంగ్రెస్ పార్టీని నన్ను
గెలిపించుకోండి పరిష్కరిస్తారన్నారు. నాకు మద్దతుగా నిలిచి
గెలిపించాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ కు ఉద్యోగ సంఘాలు
వెన్నుదన్నుగా ఉండాల అన్నారు.

# ధర్పల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ భూపతిరెడ్డి ప్రచారం.



నిజామాబాద్ ,నవంబర్ 16( సూర్య న్యూస్) ధర్పల్లి మండల్ రామడుగు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆర్ భూపతి రెడ్డి కి గ్రామ ప్రజలు బోనాలతో భారీ సంఖ్యతో మహిళలు మరియు యువకులు మరియు నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు ధర్పల్లి మండల్ రామడుగు



గ్రామంలో దుమల నర్సారెడ్డి కూతురు దుమాల కీర్తి రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆర్ భూపతి రెడ్డి కి 20.000 రూపాయలు ఎలక్షన్ ఖర్చుల కొరకు ఆర్థిక సహాయని అందజేశారు

# ఘనంగా దత్త సాయి ఆలయంలో పూజలు.



ఆర్మూర్, నవంబర్ 16 (సూర్య న్యూస్)ఆర్మూర్ మండలంలోని చేపూర్ దత్త సాయి ఆలయంలో గురువారం పూజారులు కిరణ్ కుమార్ జోషి,.కిరీటి జోషి. ఆధ్వర్యంలో పూజలు ఘనంగా నిర్వహించరు. సాయిబాబా విగ్రహాన్ని పంచామృతాలతో అభిషేకాలు చేసి,వేద మంత్రోచ్ఛరణలతో పూజా అర్చన చేసి, మంగళ హారతి ఇచ్చి,భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. అన్నదాత చేపూర్ గ్రామానికి చెందిన కుస్తాపూర్ సురేష్ కుటుంబ సభ్యులు అన్నదాన ప్రసాదాలు భక్తులకు అందించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ ఇందూరు సాయన్న,ఎంపీటీసి బాల నర్సయ్య,ఆలయ కమిటీ అధ్యక్షులు రాజారెడ్డి, సురేష్ రుక్మాజీ భక్తులు తదితరులు పాల్గొన్నారు

## పేదోడి కష్టం ... నా కష్టమే .. కాంగ్రెస్ అభ్యర్థి ఏనుగు రవీంధర్‌రెడ్డి

బాన్సువాడ ప్రతినిధి, నవంబర్ 16(సూర్య మేజర్‌న్యూస్): ప్రతీ పేదోడి కష్టం తన కష్టమేనని బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఏనుగు రవీంధర్‌రెడ్డి అన్నారు. పేదోడి కష్టం ప్రస్తుతం తన కష్టంగా భావించి వారి సమస్యలను తీరుస్తానని బాన్సువాడ కాంగ్రెస్ అభ్యర్థి ఏనుగు రవీందర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఆయన వర్ని మండలంలోని నెహ్రూనగర్, మోస్ర మండలకేంద్రం, గోవుర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లోని ప్రధాన కూడళ్ల వద్ద ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రజలకు ప్రయోజనాలు కలిగించేలా ఉందన్నారు. నియోజకవర్గంలో ప్రజలకు ఏ కష్టం వచ్చినా 24 గంటలు అందుబాటులో ఉండి వారి కష్టాలు తీరుస్తున్నానని అన్నారు. రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత, రైతు భరోసా కింద పెట్టుబడి సాయం 15000 అందిస్తామన్నారు.



గ్యాస్ సిలిండర్ 500 కు, భూమిలేని ఉపాధి కూలీలకు సంవత్సరానికి 12,000 వేలు, ప్రభుత్వం వచ్చిన సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి చెల్లిస్తామన్నారు. ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే మీ కోసమే పని చేస్తానని రవీందర్ రెడ్డి అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు అంబర్ సింగ్, యలమంచిలి శ్రీనివాసరావు, ప్రతాప్‌సింగ్ రాథోడ్, కూనీపూరి రాజిరెడ్డి, రెడ్డి రాంబాబు, వీర్రాజు, మైలారం సవాయ్ రామ్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## బిగాల సతీమణి లత ఇంటింటి ప్రచారం..

నిజామాబాద్ ,నవంబర్ 16( సూర్య న్యూస్) గురువారం గంగస్థాన్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్ బిగాల సతీమణి లత బిగాల, నగర మేయర్ దండు నీతు కిరణ్ లిబి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్ బిగాల గెలుపు కోసం వారి సతీమణి శ్రీమతి లత



బిగాల గంగస్థాన్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. లికారు గుర్తుకి ఓటు వేసి గణేష్ బిగాల ని గెలిపించాలని కోరారు.

## సైబర్ నేరాల ఉచ్చులో పడవద్దు.. ఎస్ఐ కోనారెడ్డి




పెద్ద కొడప్గల్ నవంబర్ 16 సూర్య :- సైబర్ నేరాల అప్రమత్తంగా ఉండాలని ఎస్ ఐ కోనారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని పురుగు మందుల దుకాణ సమీపంలో వ్యవసాయ కూలీలు, హమాలీలు ప్రజలకు గురువారం సైబర్ నేరాల పట్ల జరిగే మోసాల గురించి అవగాహన కల్పించారు.. ఫోన్లకు వచ్చే మెసేజ్లు, లింకులపై ఓపెన్ చేయకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, గుర్తుతెలియని వ్యక్తులకు అకౌంట్ సంబంధించిన సమాచారం ఇవ్వరాదని సూచించారు. సైబర్ నేరాల ఉచ్చులో పడినట్లయితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని లేనియెడల 1930కు ఫోన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది లు రవీందర్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ అర్బన్ ఎన్నికల్లో కామన్ మాన్ స్వతంత్ర అభ్యర్థి పడకంటి రాముదే గెలుపు అని తేల్చి చెబుతున్న ప్రజల అభిమానం...



నిజామాబాద్ టౌన్, నవంబర్ 16 (సూర్య న్యూస్)రాష్ట్రమంతటా పలానా పార్టీ గెలుస్తుంది అనే ఆలోచనలో ఉంటే నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో మాత్రం కొత్త విప్లవం చోటు చేసుకుంది మొన్నటివరకు ఆ పార్టీ అభ్యర్థి గెలుస్తాడు ఈ పార్టీ అభ్యర్థి గెలుస్తాడు అని అనుకున్న ప్రజలు స్వతంత్ర అభ్యర్థి పడకంటి రాము పోటీలో ఉన్నాడని తెలియగానే ఒక్కసారిగా ప్రజల మద్దతు రాముకు అనుకూలంగా ఉన్నట్లు రాము ప్రచారంలో ప్రజలు ఆదరిస్తున్న తీరుతో స్పష్టం అవుతోంది.పడకంటి రాము ఎలాంటి సామాజిక వర్గ మద్దతు గానీ, ఆర్థిక బాక్గ్రౌండ్ గానీ, పొలిటికల్ బాక్గ్రౌండ్ గానీ లేకుండా ఒక నిరుపేద కుటుంబం నుంచి కూలి పనులు చేస్తూ ఎన్నో రకాల ఉద్యోగాలు చేస్తూ మూడు పీజీ లు చేసిన విద్యావంతుడిగా విశ్వకర్మ కుటుంబంలో పుట్టి తల్లి తండ్రి ఎవరూ లేని అనాథగా బతుకుతూ శ్రమించి ఎదిగి ఎంతోమంది యువతకు ఆదర్శంగా నిలుస్తున్న వ్యక్తిగా ప్రత్యేక గుర్తింపు సంపాందించారు. నిజామాబాద్ లో పలు సమస్యలపై ధైర్యంగా వివిధ రంగాల అధికారుల్ని నాయకుల్ని ప్రశ్నిస్తూ సమస్యలు ముందు పెడుతూ కొన్ని పార్టీల ప్రముఖ నాయకులు కార్పొరేటర్ లు రౌడీలతో దాడులు చేయించినా బెదరకుండా ఎన్నో అభివృద్ధి పనులు చేయిస్తూ 2018కి ముందు ఎవరికీ తెలియని వ్యక్తి ఒక్కసారిగా దాదాపు నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలోని లక్ష మంది మనసులో నిలిచే స్థాయికి రావటం ఒక శుభ మార్పుగా సీనియర్ రాజకీయ విశ్లేషకులు యువత భావిస్తున్నారు. ఈ సందర్భంగా ఒక్క రూపాయి కూడా ఆశించకుండా తన గురించి ప్రజలకు తెలిసేలా సపోర్ట్ చేసిన మీడియా మిత్రులందరికీ రాము కృతజ్ఞతలు తెలిపారు.

# బంజారా, గిరిజనుల అభివృద్ధి కేవలం బిజెపితోనే సాధ్యం - అన్నపూర్ణమ్మ



భీమ్గల్,నవంబర్16 (సూర్య న్యూస్)బంజారా, గిరిజనుల అభివృద్ధి కేవలం బిజెపితోనే సాధ్యమని బిజెపి పార్టీ అభ్యర్థి అన్నపూర్ణమ్మ అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా భీమ్గల్ మండలం రాహత్ నగర్, తాళ్లపల్లి గ్రామాలలో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్,బిఆర్ఎస్ ప్రభుత్వాలు బంజారా, గిరిజనులకు తీవ్ర అన్యాయం చేశాయని మండిపడ్డారు. పొడుభూముల పట్టాలు అసలైన లబ్దిదారులకు ఇవ్వకుండా కేవలం బిఆర్ఎస్ నాయకులకే ఇచ్చుకున్నారని ఏద్దేవా చేసారు. బంజారా మరియు గిరిజనుల అభివృద్ధి కేవలం బిజెపితోనే సాధ్యమన్నారు. దేశంలోనే అతిపెద్ద అవినీతి పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. మంత్రి ప్రశాంత్ రెడ్డి నియోజకవర్గంలో చేసిన ప్రతీ పనిలో 30% కమిషన్ తీసుకున్నాడని ఆరోపించారు. మంత్రి ప్రశాంత్ రెడ్డి మరియు అతని సోదరుడు నియోజకవర్గంలో యువతను గంజాయికి బానిసలుగా చేసారని మండిపడ్డారు. బిఆర్ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీలు రెండు ఒకటేనని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. రాష్ట్రంలో డబల్ ఇంజిన్ సర్కార్ వస్తే ప్రతీ వ్యక్తికి న్యాయం జరుగుతుందన్నారు.ప్రధాని మోదీ గారు రాష్ట్రానికి జాతీయ పసుపు బోర్డు కేటాయించడంతో ప్రతిపక్షాలకు దిమ్మతిరిగిపోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గెలిస్తే పార్టీ మారమని గ్యారంటీ ఇస్తారా అని విమర్శించారు. బాల్కొండలో బిజెపిని గెలిపిస్తే అర్హులందరికీ ఇండ్లు, పెన్షన్లు మరియు రేషన్ కార్డులు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. బాల్కొండలో బిజెపికి ఒక్కసారి అవకాశం ఇస్తే ఎప్పుడు చూడనంత అభివృద్ధి చేసి చూపిస్తానని ధీమా వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ మేనిఫెస్టోలో కొత్తగా 400/-కే సిలిండర్ ఇస్తామని చెప్తున్నారని, ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉండి కూడా ఇయ్యనిది మళ్ళీ గెలుస్తే ఇస్తామనడం కెసిఆర్ అసమర్ధ పాలనకు నిదర్శనమని విమర్శించారు. బాల్కొండలో బీజేపీని గెలిపిస్తే మరెన్నో అభివృద్ధి పనులుచేస్కోవచ్చని ధీమా వ్యక్తం చేసారు. అనంతరం కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ పార్టీలకు చెందిన పలువురు మెండోరా మండలం వెల్గటూరు తాండ యువకులు బీజేపీలో చేరడం జరిగింది వారితో పాటు కమ్మర్ పల్లి మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన ముదిరాజ్ కులస్థులు మరియు పలువురు యువకులు అన్నపూర్ణమ్మ గారి సమక్షంలో బీజేపీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మల్కాన్నగారి మోహన్,మండల అధ్యక్షులు ములిగే మహిపాల్, లింబాద్రి, సాయిరెడ్డి, తిరుపతి బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్యే పార్టీ వినయ్ కుమార్ రెడ్డి సతీమణి ఇంటింటికి ఎన్నికల ప్రచారం.. ఎహస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించండి..

నిజామాబాద్, నవంబర్ 16 (సూర్య న్యూస్) ఆర్మూర్ మండల కేంద్రంలోని వెంకటేశ్వర కాలనీలో ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వినయ్ కుమార్ రెడ్డి సతీమణి అనన్య రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీకి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని, కుటుంబంలోని ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటేసి పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని వెంకటేశ్వర కాలనీ ఆడపడుచును కోరారు. ఆమెతోపాటు మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు ప్రచారంలో పాల్గొన్నారు.



## కారు గుర్తుకు ఓటు వేయండి.... తెరాస నేత నార్ల ఉదయ్.....

బాన్సువాడ టౌన్, నవంబర్ 16 (సూర్య మేజర్ న్యూస్) కారు గుర్తుకు ఓటు వేసి, %దీ=హా% అభ్యర్థి పోచారం శ్రీనివాస్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెరాస నేత నార్ల ఉదయ్ అన్నారు. పార్టీలో వివిధ పదవులు చేపట్టిన పార్టీ కోసం, పార్టీ అభ్యర్థి విజయం కోసం ప్రచార కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటున్నారు. గురువారం అయిన పట్టణంలోని పలు కాలనీలో పార్టీ తరఫున ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్య రిపోర్టర్ ఆయనను పలకరించగా, బాన్సువాడలో పోచారం శ్రీనివాస్ రెడ్డిఈ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలుస్తారన్నారు. బాన్సువాడ నియోజకవర్గం తో పాటు బాన్సువాడలో వేలాది కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టిన ఘనత శ్రీనివాస్ రెడ్డికి దక్కుతుందన్నారు. మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ సన్నిహితుడుగా పేరుగాంచిన ఉదయ్, పార్టీ కోసం తనవంతు సేవలందిస్తున్నారు. ఎన్నికల్లో శ్రీనివాసరెడ్డి గెలుపు కోసం స్థానిక నేతలతో కలిసి ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటున్నామన్నరు. పోచారం శ్రీనివాస్ రెడ్డినీ భారీ మెజార్టీతో గెలిపిస్తే, నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని ఓటర్లకు వివరిస్తున్నామన్నారు. ఎన్నికల్లో ప్రజలు ప్రతిపక్షాల కల్లబొల్లి మాటలు నమ్మ వద్దని ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. బాన్సువాడ లో పోచారం గెలుపు నల్లేరు పైన నడకేనని, భారీ మెజార్టీ లక్ష్యంగా ముందుకు సాగుతున్నామనిఅన్నారు. ప్రతిపక్షాలు అభ్యర్థులు వలస వచ్చిన వారని, ప్రజలు అంత గమనిస్తున్నారని, స్థానికుడైన పోచారంకి మద్దతు తెలిపి ఓట్లు వేస్తారని ఆయన అన్నారు. ప్రజాబలం ఉండటం వల్లనే నియోజకవర్గంలో ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి, మంత్రి పదవులు స్పీకర్ పదవి చేపట్టారన్నారు. ఎంత ఉన్నత స్థానంలో ఉన్న నియోజకవర్గ ప్రజల పైన దృష్టి సారించి వారికి ఎనలేని సేవలు చేశారని ఆయన కొనియాడారు. ఎన్నికల్లో పోచారం కు రికార్డు స్థాయి మెజార్టీ వస్తుందనిధీమా చేశారు.

## ప్రతీ కార్యకర్త సైనికుల వలే పనిచేయాలి .. కర్ణాటక ఎమ్మెల్యే అభయ్ పటేల్

బాన్సువాడ ప్రతినిధి, నవంబర్ 16(సూర్య మేజర్న్యూస్): ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త ఎన్నికల్లో సైనికులా పని చేయాలని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కర్ణాటక ఎమ్మెల్యే అభయ్ పటేల్ అన్నారు. గురువారం బాన్సువాడ పట్టణంలోని బిజెపి కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను బిజెపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పరిష్కరిస్తామని ప్రజలకు వివరించాలన్నారు. గ్రామస్థాయిలో బూతు స్థాయిలో కార్యకర్తలు కష్టపడి పని చేసినప్పుడే ప్రజలు బిజెపి వైపు చూస్తారని ఆ విధంగా పనిచేయాలని సూచించారు.బిజెపి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త నియమ నిబంధనలతో పనిచేయాలన్నారు. మనం చేపట్టే సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరుగుతూ తెలియజేయాలని ఆయన అన్నారు. బిజెపితోనే ప్రజల జీవితాలలో వెలుగులు వస్తాయని, గ్రామాలు, అభివృద్ధి పదంలోదూసుకుపోతాయని ఓటర్లకు వివరించాలన్నారు

# బీఆర్ఎస్ పథకాలు భేష్...



## సంక్షేమ పథకాలకు బ్రహ్మరథం పడుతున్న ప్రజలు...

రుద్రూర్ నవంబర్ 16 (సూర్య న్యూస్) అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం రుద్రూర్ మండల్ వ్యాప్తంగా బిఆర్ఎస్ శ్రేణులు ఇంటింటా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పోచారం సురేందర్ రెడ్డి పాల్గొని మండలంలోని గ్రామాల్లోకి వెళ్లి లబ్ధి పొందిన వారికీ సంక్షేమ, అభివృద్ధి పథకాలను గుర్తు చేస్తూ కేసీఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోని ప్రజలకు వివరించారు. కారు గుర్తుకే ఓటు వేసి బాన్సువాడ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి పోచారం శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు కోరారు. ఈ సందర్భంగా పోచారం సురేందర్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ ఎస్ ప్రభుత్వం నూతనంగా విడుదల చేసిన మ్యానిఫెస్టోలోని అంశాలు కేసీఆర్ భీమా పథకం ద్వారా ప్రతి పేద ఇంటికి రూ.5 లక్షలు, రైతులకు రైతు బంధు సహాయం ద్వారా రూ.16,000, పేద కుటుంబాలకు గ్యాస్ సిలిండర్ రూ.400, ఆసరా పెన్షన్ లు రూ.5016, సౌభాగ్య లక్ష్మి పేద మహిళలకు రూ.3000, కేసీఆర్ ఆరోగ్య రక్ష రూ. 15 లక్షలు, దివ్యంగుల పెన్షన్ రూ. 6,016 అంశాలను ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి బాన్సువాడ నియోజకవర్గ అభ్యర్థి పోచారం శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పత్తి లక్ష్మణ్, కార్యదర్శి నేరుగంటి బాలరాజు, జెడ్పిటిసి నారోజీ గంగారం, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ తోట సంగయ్య, కో ఆప్షన్ సభ్యులు షేక్ మస్తాన్, విండో చైర్మన్ బద్దం సంజీవరెడ్డి, మాజీ విండో చైర్మన్ పత్తి రాము, గ్రామ అధ్యక్షులు తోట్ల గంగారం, నాయకులు అక్కపల్లి నాగేందర్, పత్తి నవీన్, దౌర్ సాయిలు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డీట్ -తెలంగాణ అప్లికేషన్ పై అవగాహన కార్యక్రమం



కామారెడ్డి, నవంబర్ 16, సూర్య : ప్రభుత్వ ఆర్ట్స్ %డ% సైన్స్ కళాశాల (స్వయంప్రతిపత్తి ) కామారెడ్డిలో తృతీయ సంవత్సరం విద్యార్థులకు డీట్ ( డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజి ఆఫ్ తెలంగాణ ) ఇంటర్నెట్ అప్లికేషన్ పై టి యస్ కె సి -టాస్క్ ఆధ్వర్యంలో ఒకరోజు అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగినదని కళాశాల ప్రిన్సిపాల్ డా కే విజయ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మారుతున్న సాంకేతికతను ఉపయోగించుకోవాలని తెలిపారు.
ఈ అప్లికేషన్ ద్వారా తృతీయ సంవత్సరం విద్యార్థులు తమ పేరును నమోదు చేసుకోవడం ద్వారా విద్యార్థుల చరవాణికే ఉద్యోగ నియామకాలకు సంభందించిన సమాచారం అందుతుందని, డిగ్రీ విద్య పూర్తి అవ్వగానే విద్యార్థులు తమకు ఉన్న మెళకువలను బట్టి కోరుకున్న రంగంలో ఉద్యోగం సాధించడం సులభం అవుతుందని ఇటువంటి నూతన ఆవిష్కరణల ద్వారా విద్యార్థులు లబ్ధి పొందవచ్చని డీట్ డైరెక్టర్ అనిల్ కుమార్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ద్వారా తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో కళాశాల టి యస్ కె సి సమన్వయకర్త ఫర్హీన్ ఫాతిమా, మెంటర్ అజహరోద్దీన్ ,టాస్క్ రిలేషన్షిప్ మేనేజర్ శ్రీనాథ్ రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కి ఓటు వేసినా బీఆర్ఎస్ కి ఓటు వేసినట్టే- బీజేపీ కామారెడ్డి అసెంబ్లీ అభ్యర్థి కాటిపల్లి వెంకట రమణ రెడ్డి



కామారెడ్డి, నవంబర్ 16, సూర్య :కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసినా బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేసినట్టు అని బీజేపీ కామారెడ్డి అసెంబ్లీ అభ్యర్థి కాటిపల్లి వెంకట రమణ రెడ్డి అన్నారు.కామారెడ్డి మండలం ఈశ్రోజీవాడి గ్రామంలో బీజేపీ కామారెడ్డి అసెంబ్లీ అభ్యర్థి కాటిపల్లి వెంకట రమణ రెడ్డి గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన 27 మందికి బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రచారంలో 6 గ్యారెంటీ ల గురించి చెప్తున్న కాంగ్రెస్ నాయకులు ఎన్నికల తర్వాత గెలిచిన ఎమ్మెల్యే లు పార్టీ మారరు అని గ్యారెంటీ ఇవ్వగలరా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ కి ఓటు వేసినా బిఆర్ఎస్ కు ఓటు వేసినట్టే అని అన్నారు. కేసీఆర్ పాలన పై విసిగిన ప్రజలు బీజేపీ వెంట ఉన్నారని, అవినీతి రహిత, సుస్థిర పాలన కోసం కమలం పువ్వు గుర్తుకి ఓటు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు పన్నాల రాజేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరిక

వేల్పూర్ ,నవంబర్16(సూర్య న్యూస్)బీజేపి జిల్లా కార్యవర్గ సభ్యులు వేల్పూర్ మండల కేంద్రానికి చెందిన పన్నాల రాజేశ్వర్ రెడ్డి గురువారం బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో బీజేపీ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం...



రుద్రూర్ ,నవంబర్ 16 (సూర్యన్యూస్) రుద్రూర్ మండల కేంద్రంలోని సులేమాన్ ఫారం, చిక్కడపల్లి, బొప్పాపూర్, గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ బీజేపీ పార్టీని ఆదరించమని ఓటర్లను కోరారు. రానున్న ఎన్నికల్లో బిజెపి పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని బిజెపి నాయకులు ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బిజెపి అభ్యర్థి యెండల లక్ష్మీ నారాయణను భారీ మెజారిటీతో గెలిపించాలని వారు ఓటర్లను ప్రార్థించారు.ఈ ప్రచార కార్యక్రమంలో బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు హరి కృష్ణ, సుధాకర్ గౌడ్, వడ్ల సాయినాథ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నియంత్రత్వ ..,మతోన్మాద పాసిస్టు పార్టీలను ఓడించండి

- ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు ప్రభాకర్ పిలుపు.




ఆర్మూర్, నవంబర్ 16(సూర్య న్యూస్) ప్రస్తుతం జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర ఎన్నికల్లో ప్రజలు నియంత్రత్వ, మతోన్మాద పాసిస్టు బీఆర్ఎస్, బిజెపి, ఎంఐఎం పార్టీ లను ఓడించాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు వి ప్రభాకర్ పిలుపు ఇచ్చారు.గురువారం ఆర్మూర్ పట్టణంలోని కుమార్ నారాయణ భవన్ లో ఎన్నికలపై అవగాహనా కోసం సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఎన్నికల పోస్టర్స్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నేడు జరుగుతున్న ఎన్నికలు ప్రజల చేతిలో ఒక వజ్రాయుధం లాంటిదని దేశంలో, రాష్ట్రంలో మతోన్మాద పాసిజం నియంతృత్వంతో ప్రజాస్వామిక హక్కులను, ప్రశ్నించేతతత్వం పెంచిపోసిస్తున్నారు అందుకే వీళ్లకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉంది అన్నారు. కేంద్రంలో మతఉన్మాదిగా మారిన బిజెపి దీనికి బిటీంగా పని చేస్తున్న బీఆర్ఎస్, ఎంఐఎం లను ఓడించాలని, ప్రజాస్వామిక హక్కులకోసం నిలబడే వారికి మద్దత్తు ఇవ్వాలని అయన కోరారు. కెసిఆర్ రెండు దపాలుగా గెలిచినా ప్రజలకు ఒరిగింది ఏమిలేదన్నారు. జిల్లాలో జిల్లలో షుగర్ ఫ్యాక్టరీ మూత వద్దదని ఇప్పటికి దాని పై ఎలాంటి చర్యలు లేవన్నారు. ఎన్నికల హామీలను అమలు చెయడంలో కెసిఆర్ కు ఏమాత్రం చిత్తశుద్ధి లేదు అన్నారు. ప్రజలు ఈ సారి మత్తశక్తులు అయినా బిజెపి, ఎంఐఎం నియంతృత్వ బీఆర్ఎస్ ను చిత్తుగా ఓడించి తగిన బుద్ది చెప్పాలని అయన కోరారు. కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి బి,దేవారం, జిల్లా నాయకులు రామకృష్ణ, ముత్తేన్న, ఆర్మూర్ సబ్ డివిజన్ కార్యదర్శి కిషన్, పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు నరేందర్, నాయకులు నజీర్, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పిల్లల కోసం కార్యక్రమం

కామారెడ్డి, నవంబర్ 16, సూర్య :కామారెడ్డి ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో పిల్లల కోసం కార్యక్రమంలో భాగంగా ఈరోజు సన్నాహక సమావేశం జరిగింది. ఈనెల 18 శనివారం నుండి ప్రారంభం కానున్న హ్యాండ్ షేక్ కార్యక్రమానికి సంబంధించి గుర్తింపు పత్రాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ రవీందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే విజయ్ కుమార్ జిల్లా విద్యాధికారి రాజు ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ లిప్రభుత్వ ప్రాథమిక ప్రాథమిక పాఠశాలలో చదివే వెనుకబడిన పిల్లల్లో రాయడం చదవడం వంటి నైపుణ్యాన్ని పెంపొందించడానికి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కృషి చేయాలని సూచించారు.జిల్లా విద్యాధికారి రాజు మాట్లాడుతూ బడి మానేసిన పిల్లలకు విద్య ప్రాధాన్యత వివరించి వారు చదువు కొనసాగించడానికి తోడ్పడాలి అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే విజయ్ కుమార్ మాట్లాడుతూ లిప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సృజనాత్మకతను గుర్తించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే. కిష్టయ్య, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ వి శంకర్, విద్యాశాఖ సెక్టోరియల్ అధికారులు శ్రీపతి, నాగవేందర్, ఎంఈఓ రామస్వామి, ఎన్. ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్, డాక్టర్ శారద, డాక్టర్ వెంకటేశ్వర్లు, అధ్యాపకులు, వాలంటీర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బోర్గం గ్రామ బి అర్ ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన బాజిరెడ్డి గోవర్ధన్.



ఇందూరు ,నవంబర్ 16 (సూర్య న్యూస్)నిజామాబాదు రూరల్ నియోజకవర్గం మోపాల్ మండలం బోర్గం గ్రామ బి అర్ ఎస్ పార్టీ కార్యాలయన్ని గురువారం ఉదయం రూరల్ ఎం ఎల్ ఏ బాజిరెడ్డి గోవర్ధన్ పార్టీ జెండా ను ఆవిష్కరించి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించరు. అనంతరం గ్రామానికి చేందిన యువకులు పార్టీ లో చేరారు. వారికీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి మాట్లాడుతూ యువకులు పార్టీ లో చేరడం సంతోషాకరమణి భారీ మెజారిటీ తో బి అర్ ఎస్ పార్టీ ని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమం లో నూడా చైర్మన్ ఈగ సంజీవ రెడ్డి, గ్రామ బి అర్ ఎస్ అధ్యక్షులు ఈగ నర్సారెడ్డి, సొసైటీ చైర్మన్ చంద్ర శెకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను నెరవేరుస్తాం..

### - కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్.





భీమ్‌గల్ ,నవంబర్16 (సూర్య న్యూస్)కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముత్యాల సునిల్ కుమార్ అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా కమ్మర్ పల్లి మండలం బషీరాబాద్, హాసకొత్తూర్, చౌట్పల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ మహిళ ఖాతాలో మహాలక్ష్మి పథకం కింద 2500 రూపాయలు, పించను 4000 లకు పెంచుతామని తెలిపారు.రైతు భరోసా కింద 15000 పెట్టుబడి సాయం, రైతు కూలీలకు సంవత్సరానికి 12000, ప్రతీ కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, విద్యార్థులకు 5 లక్షల విద్యా కార్డులు, ప్రతీ మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మిస్తామని తెలిపారు. పింఛను 4000 అందిస్తామని తెలిపారు.ప్రజలను బీఆర్ఎస్ పార్టి మోసం చేసిందని, దోపిడి చేసిందని బీఆర్ఎస్ పార్టీపై తిరగబడి తరిమికొట్టాలని ముత్యాల సునీల్ కుమార్ పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇటుక బట్టీలకు విలువైన వృక్షాల చేరవేత...



### వాల్టా కు తూట్లు పొడుస్తున్న అక్రమార్కులు..

### హరితహారం లక్ష్యం నెరవేరేనా...

రుద్రూర్ ,నవంబర్ 16( సూర్య న్యూస్) అక్రమ సంపాదనకు అలవాటుపడిన కొందరు అక్రమార్కులు చెట్లను యథేచ్ఛగా నరికివేస్తున్నారు. రుద్రూర్ మండలంతో పాటు కోటగిరి, వర్ని నుండి ట్రాక్టర్ లలో అక్రమ కలపను ఇటుక బట్టీలకు తరలిస్తున్నారు. తెలంగాణకు హరితహారం పేరుతో ప్రభుత్వం ఏటా కోట్లాది రూపాయల ప్రజాధనం ఖర్చు చేస్తూ చేస్తుంటే.. అటవీశాఖ అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. పలువురు అధికారులకు ప్రతి నెలా ముడుపులు ముట్టచెబుతున్నామనే ధీమాతో అక్రమార్కులు విలువైన కలపను సొమ్ము చేసుకుంటున్నారు . కోటగిరి,వర్ని,చందూర్,రుద్రూర్ తో పాటు పలు మండలాల నుంచి నిత్యం కలప రవాణా జోరుగా సాగుతోంది. అటవీ ప్రాంతంలోని వేప, తుమ్మ, చింత చెట్లను దర్జాగా నరికివేస్తూ ట్రాక్టర్ ల ద్వారా చుట్టుపక్కల ప్రాంతాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

మామూళ్లు ఎవరికి.......?

కలప అక్రమ రవాణాపై అటవీశాఖ అధికారులపై పెద్ద ఎత్తున ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ దందా సాగిస్తున్న వ్యాపారుల నుంచి నెల నెలా మామూళ్లు పుచ్చుకుంటున్నట్లు తెలుస్తోంది. అధికారులు, కలప వ్యాపారులు చేతులు కలపడంతో వారి సంపాదన మూడు పువ్వులు.. ఆరుకాయలుగా వర్ధిల్లుతోందనే ప్రచారం జరుగుతోంది. ఉన్నతాధికారులకు అనుమానం రాకుండా.. అప్పుడప్పుడూ తూతూ మంత్రంగా కేసులు నమోదు చేస్తూ.. పెద్ద ఎత్తున దందా జరుగుతున్నట్టు సమాచారం.

ఇటుక బట్టీల నిర్వహణ కోసం అనుమతి తీసుకుంటున్న కొంత మంది వ్యక్తులు విలువైన కర్రను అందులో ఉపయోగిస్తున్నారని సమాచారం. ఇంతా జరుగుతున్నా అక్రమ కలప రవాణాను అరి కట్టేందుకు అటవీశాఖ అధికారులు తీసుకున్న చర్యలు మాత్రం శూన్యంగా కనిపిస్తున్నాయి. ఈ విషయంలో అధికారులు మేలుకోకుంటే.. భవిష్యత్‌లో ఎన్ని మొక్కలు నాటినా నిష్ప్రయోజనమేనని పర్యావరణ వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా ప్రజా ఆశీర్వాద సభ...






### భారీ సంఖ్యలో హాజరైన ప్రజలు...

నిజామాబాద్,నవంబర్16(సూర్య న్యూ సీఎం కేసీఆర్ కృషి వల్ల నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం లో ఎన్నో అభివృద్ధిలు పనులు చేసుకోవడం జరిగిందన్నారు. డిచిపల్లి మండలంలో ఏర్పాటుచేసిన ఆశీర్వాద సభలో ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ సభలో మాట్లాడుతూ తెలంగాణ రాకుండా ముందు ఎలా ఉండే తెలంగాణ వచ్చిన తర్వాత ఎలా ఉంది ప్రజలు గమనించాలి.. ముఖ్యమంత్రి కి కృషి వల్ల మోపాల్ మండలం, ఇందల్వాయి మండలం ఏర్పడడం జరిగింది, కొన్ని రోజుల క్రితమే మరో మండలం రామడుగు మండలంగా రూపు దాల్చిన ఉంది కేసీఆర్ దయవల్ల.. అదేవిధంగా ధర్పల్లి మండలంలో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి మంజూరు చేయడం జరిగింది, అదేవిధంగా ధర్పల్లి మండలంలో నర్సింగ్ కాలేజీ మంజూరు చేయాలని వారు కోరారు, అదేవిధంగా డిచ్పల్లి మండలంలో కూడా డిగ్రీ కళాశాల మంజూరు చేయడం జరిగింది, తమరుతో మరో డిచ్పల్లి మండలంలో ఇంజనీరింగ్ కాలేజ్ మంజూరు చేయాలని వారు కోరడం జరిగింది, అదేవిధంగా నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం లో తండాలను 50 గ్రామపంచాయతీలుగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ది, అదేవిధంగా రూరల్ నియోజకవర్గం లో పోడు భూములకు 3000 ఎకరాలు పట్టాలు పంపిణీ చేయడం జరిగింది మీయొక్క సహకారంతో అని ఆయన పేర్కొన్నారు.నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం లో చాలామంది యువకులు నిరుద్యోగులుగా ఉన్నారు వారికి గవర్నమెంట్ నుంచి ఫుడ్ ప్రాసెసింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలని గౌరవ ముఖ్యమంత్రి కి వివరించారు దానివల్ల వారికి ఉపాధి ఉపాధి కల్పించిన వారుము అయితామని వారు పేర్కొన్నారు.జక్రన్ పల్లి మండల్ లో మండలవాసుల చిరకాల వాంఛ ఎయిర్పోర్ట్ కావాలని చాలా కాలం నుండి ఎదురుచూస్తున్నారు, ఫారెస్ట్ క్లియరెన్స్ కూడా వచ్చింది, సెంట్రల్ గవర్నమెంట్ సహకరించకున్నా రాష్ట్ర ప్రభుత్వం నుంచి 100 కోట్లు మంజూరు చేసి ఏర్పోర్ట్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ముఖ్యమంత్రి కేసీఆర్ కి విజ్ఞప్తి చేశారు.ఇప్పటివరకు 17000 కోట్ల రూపాయలు రుణమాఫీ చేయడం జరిగింది, ఇంకో 4000 కోట్లు రుణమాఫీ చేయాల్సి ఉంది దాన్ని కూడా తొందర్లో రుణమాఫీ చేసి కాంగ్రెస్ బిజెపి నాయకుల నోరులు మోపించాలని, మనం రుణమాఫీ చేస్తుంటే రుణమాఫీ చేయకుండా అడ్డుపడుతున్న కాంగ్రెస్ బిజెపి నాయకులకు తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పేర్కొన్నారు.ఇందల్వాయి, మోపాల్, రామడుగు, ఎలాగైతే ఏర్పడ్డాయో మండలాలు గా ఇంకొకటి గుండారం మండలాన్ని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ కి విజ్ఞప్తి చేశారు.

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో గృహలక్ష్మి చాలా తక్కువగా మంజూరయ్యాయి సార్ రూరల్ నియోజకవర్గంలో ఎస్సీ ఎస్టీలు బీసీలు చాలా బీద ప్రజలు ఉన్నారు ఇంకొక్క పదివేల గృహలక్ష్మి మంజూరు చేయాలని కెసిఆర్ గారికి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా సిరికొండ మండలంలో కూడా ఐటిఐ కాలేజ్ ని మంజూరు చేశారు సార్ ప్రత్యేక ధన్యవాదాలు అని ఆయన వివరించారు.21 ప్యాకేజీ పనులు తొందరగా జరుగుతున్నాయి సార్ నాలుగు పంపులు కంప్లీట్ చేసుకోవడం జరిగింది, ఎలాగైతే ఈ ప్రాజెక్టు కింద మంచిప్ప రిజర్వాయర్ కింద ముంపు గ్రామ ప్రజలకు వారికి సరైన నష్టపరిహాన్ని ఇవ్వాలని ఇప్పించాలని సీఎం కేసీఆర్ గారికి విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్ట్ కంప్లీట్ అయితే నిజాంబాద్ రూరల్ నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరు అందుతోంది అని వివరించారు.నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం లో ఇంకా మిగిలిన పనులు చేపట్టవలసినవి ఉన్నవి తమరితో చర్చించి నిధులు మంజూరు చేయాలని సీఎం కేసీఆర్ ని ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ విజ్ఞప్తి చేశారు.

# డిజిటల్ యుగంప డేటా సైంటిస్ట్...

సైంటిస్టు.. అనగానే గుర్తొచ్చేవి.. పరిశోధనలు, నూతన ఆవిష్కరణలు! ఇంజనీరింగ్, టెక్నాలజీ, మెడిసిన్, సైన్స్ రంగాల్లో శాస్త్రవేత్తల అలుపెరుగని కృషి.. మానవ జాతి చరిత్రను మలుపుతిప్పే వారి ఆవిష్కరణల గురించి మనకు తెలిసిందే! నేటి డిజిటల్ యుగంలో మరో నయా సైంటిస్టు సేవలు కీలకంగా మారుతున్నాయి.. అతనే డేటా సైంటిస్ట్!! ప్రస్తుత ఈ–కామర్స్ ప్రపంచంలో రోజూ పుట్టుకొస్తున్న జెటా బైట్ల (విస్తృతమైన) డేటాను అమూల్యమైనదిగా మార్చగలిగే నిపుణులే డేటాసైంటిస్ట్లు. గత కొన్నేళ్లుగా సాఫ్ట్వేర్ రంగంలో హాట్ కెరీర్గా మారిన 'డేటాసైంటిస్ట్'.. గురించి తెలుసుకుందాం...

%ఖుఱీవవతీ +ఱఱుఱఅఎవ%ఎవరీ డేటా సైంటిస్ట్?

ప్రస్తుత కంప్యూటర్ యుగంలో అన్ని రంగాల్లో విస్తృతంగా ఉత్పత్తి అవుతున్న డేటాను విశ్లేషించి.. దాన్నుంచి విలువైన సమాచారాన్ని రాబట్టి వ్యాపార వృద్ధికి దోహదపడే నిపుణులను డేటాసైంటిస్ట్లని అంటున్నారు. ఈ–కామర్స్ సంస్థలు, కార్పొరేట్ కంపెనీలు, ఆర్థిక సంస్థలు, ప్రభుత్వ సంస్థలు తదితరాల్లో 'జెటా బైట్ల' కొద్దీ డేటా ఉత్పత్తి అవుతోంది. ఈ డేటా ఇప్పుడు కంపెనీల వ్యాపార వ్యూహాలకు ఆయుధంగా మారుతోంది. విశ్లేషణ ద్వారా డేటాలో దాగున్న విలువైన సమాచారాన్ని గుర్తించి.. సంగ్రహించగలిగిన వారే... డేటా సైంటిస్ట్లు. అలా సంగ్రహించిన విలువైన సమాచారంతో వినియోగదారుల అవసరాలు గుర్తించి.. అందుకు తగ్గ ఉత్తమమైన వస్తు, సేవల రూపకల్పనకు డేటా సైంటిస్ట్లు దోహదపడతారు. తద్వారా వ్యాపారాల వృద్ధికి బాటలు వేస్తారు. డేటాను విశ్లేషించి అత్యున్నత నిర్ణయాలు తీసుకోవడం వల్ల బిజినెస్ వృద్ధి చెంది లాభాలు పెరుగుతాయి.

అర్హతలు..

డేటాసైన్స్లో ఎంట్రీ లెవెల్ ఉద్యోగాలకు మ్యాథ్స్/స్టాటిస్టిక్స్/కంప్యూటర్స్ సైన్స్లో గ్రాడ్యుయేషన్ తప్పనిసరి. పైస్థాయి హోదాల కోసం ఆయా సబ్జెక్టుల్లో పోస్ట్గ్రాడ్యుయేషన్ ఉండాలి. ఇప్పటికే ఐటీలో పనిచేసిన అనుభవం ఉంటే అవకాశాలు మరింత మెరుగవుతాయి. డేటా మైనింగ్, డేటా స్ట్రక్చర్స్, డేటా మేనేజ్మెంట్, విజువలైజేషన్స్, అల్గారిథమ్స్పై పట్టుతో పాటు బిజినెస్ డొమైన్లకు సంబంధించి పరిజ్ఞానం కూడా ఉండాలి.

అవసరమైన నైపుణ్యాలు..

గణితంపై ఆసక్తి, డేటా పట్ల ఇష్టం, సమస్యలకు శాస్త్రీయ పద్ధతిలో పరిష్కారాలు గుర్తించే నేర్పు ఉంటే డేటా సైంటిస్ట్గా రాణించవచ్చు. కంప్యూటర్ సైన్స్ (లాంగ్వేజెస్, డేటాబేసెస్), స్టాటిస్టిక్స్, మ్యాథమెటిక్స్ (లీనియర్ ఆల్జీబ్రా, క్యాలిక్యులస్, ప్రాబబిలిటీ), విజువలైజేషన్ అంశాలపై సంపూర్ణ అవగాహన ఉండాలి. ప్రధానంగా ప్రతి అంశాన్ని తార్కికంగా విశ్లేషించి చూడగలిగే నైపుణ్యం ఉండాలి. కోడింగ్ స్కిల్స్ ఉండడం మేలు చేస్తుంది. డేటాసైంటిస్ట్గా విధులు నిర్వర్తించే క్రమంలో వారికి కొన్ని టూల్స్ అవసరం ఉంటుంది. వాటిలో ముఖ్యమైనవి.. ఆర్, పైథాన్ ప్రోగ్రామింగ్



లాంగ్వేజెస్. ఇప్పటికే ప్రోగ్రామింగ్ వచ్చిన వారు పైథాన్ ఎంచుకోవాలని, ప్రోగ్రామింగ్పై అవగాహన లేకుంటే 'ఆర్' లాంగ్వేజ్ వైపు మొగ్గు చూపాలని నిపుణులు సూచిస్తున్నారు. వీటితో పాటు ఇతర లాంగ్వేజ్లు, ఎస్ఏఎస్, హైవ్, మట్ల్యాబ్, ఎస్క్యూఎల్, స్పార్క్, హడూప్ తదితర టూల్స్పైనా అవగాహన అవసరం.



కెరీర్ స్కోప్..

డేటా సైంటిస్ట్ కెరీర్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) రంగంలో రారాజుగా మారింది. డేటా సైంటిస్ట్ జాబ్ ఇప్పుడు ఎంతోమంది ఐటీ రంగ ఔత్సాహికులు, ఉద్యోగులను ఊరిస్తోంది. సగటు సాఫ్ట్వేర్ ఇంజనీర్ కంటే రెట్టింపు వేతనం, టాప్ మేనేజ్మెంట్తో కలిసి పనిచేసే అవకాశం లభిస్తుండటంతో 'డేటా సైంటిస్ట్' ఆకర్షణీయ కెరీర్గా మారింది. ఉద్యోగ కల్పనలో రాబోయే కాలంలో ఎక్కువ డిమాండ్ ఉండబోయే టెక్నాలజీ కెరీర్.. డేటా సైంటిస్ట్ అని నిపుణులు పేర్కొంటున్నారు.

డేటా సైంటిస్ట్, డేటా అనలిస్ట్, బిగ్ డేటా ఆర్కిటెక్ట్, సీనియర్ అనలిస్ట్, బిగ్ డేటా డెవలపర్, బిగ్ డేటా అనలిటిక్స్ బిజినెస్ కన్సల్టెంట్, బిగ్ డేటా ఇంజనీర్ తదితర హోదాల్లో అవకాశాలు లభిస్తున్నాయి.

డేటా సైంటిస్ట్లకు టాప్ కంపెనీల్లో అవకాశాలు లభిస్తున్నాయి. మైక్రోసాఫ్ట్, టీసీఎస్, ఇన్ఫోసిస్, విప్రో, టెక్ మహీంద్ర, కాగ్నిజెంట్ లాంటి కంపెనీలు డేటా సైంటిస్ట్ నియామకాలు చేపడుతున్నాయి. స్టార్టప్లు కూడా డేటా సైంటిస్టులకు ఎర్రతివాచీ పరుస్తున్నాయి.

ప్రస్తుతం డేటా సైంటిస్ట్ల కొరత ఎక్కువగా ఉంది. దాంతో నైపుణ్యాలున్న వారికి ఉద్యోగావకాశాలు ఎక్కువగానే ఉన్నాయి. వచ్చే అయిదేళ్లలో అవకాశాలు మరింత విస్తృతమవుతాయని పలు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. భవిష్యత్తులో డేటా సైంటిస్టులకు ఉద్యోగాల సంఖ్య బాగా పెరగడంతోపాటు స్థిరమైన కెరీర్ లభిస్తుందనేది జాబ్ మార్కెట్ వర్గాల అంచనా. డేటా సైంటిస్ట్గా స్థిరపడా లంటే ఎప్పటికప్పుడు నైపుణ్యాలను సానపెట్టు కోవాల్సి ఉంటుంది.

అన్ని రంగాల్లోనూ..

సమాచారాన్ని ఉపయోగించే ప్రతి రంగంలోనూ డేటా సైంటిస్టుల అవసరం ఉంటోంది. ప్రభుత్వ రంగ సంస్థలు, ఫైనాన్స్, ఐటీ సర్వీసెస్, ఎడ్యుకేషన్, ప్రొడక్షన్, మాన్యుఫాక్చరింగ్, మార్కెటింగ్, హెచ్ఆర్, ట్రావెల్ అండ్ టూరిజం, మీడియా, హెల్త్కేర్, బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, ఈ–కామర్స్ తదితర రంగాల్లో ఉద్యోగాలు లభిస్తాయి.

రోజువారీ జీవితంలోనూ డేటాసైన్స్ పాత్ర ఎంతో! విమానాల రాకపోకల షెడ్యూళ్ల రూపకల్పన, క్రైమ్ డిటెక్షన్, ఇమేజ్ ఐడెంటిఫికేషన్, నీటి పరిరక్షణ, ఫ్రాడ్ డిటెక్షన్, సెక్యూరిటీ సంబంధిత విభాగాల్లో డేటా సైన్స్ అనువర్తనాలు ఉపయోగపడుతున్నాయి. మానవ వనరుల విభాగంలో వనరుల పంపకాల్లోనూ డేటా సైన్స్ను ఉపయోగిస్తున్నారు.

ఆకర్షణీయ వేతనాలు :

ఐటీ రంగంలో సాఫ్ట్వేర్ ఇంజనీర్లకు మొదట్లో ఏడాదికి రూ.3 లక్షల వరకు వేతనం లభిస్తోంది. దీనికి రెట్టింపు వేతనాలు నైపుణ్యాలున్న డేటా సైంటిస్టులకు లభిస్తున్నాయి. ఫ్రెషర్స్కు కనీస ప్రారంభ వేతనం రూ.7 లక్షల నుంచి మొదల వుతోంది. నాలుగైదేళ్ల అనుభవమున్న నిపుణు లకు రూ.12 లక్షల వరకు వార్షిక ప్యాకేజీలు లభిస్తున్నాయి.

ప్రముఖ విద్యా సంస్థ నుంచి పట్టభద్రుడై, ఉన్నత నైపుణ్యాలు ఉంటే ఆకర్షణీయ వేతన ప్యాకేజీలతో ఆఫర్లు అందుకోవచ్చు. అర్హతలు, నైపుణ్యాలు, అనుభవం ఆధారంగా మెరుగైన వేతనాలు, ఉజ్వల కెరీర్ను సొంతం చేసుకోవచ్చు.

కోర్సులు :

మార్కెట్లో డేటా సైంటిస్టులకు డిమాండ్ ఉండడంతో ఆ కోర్సును ఆఫర్ చేసే విద్యాసంస్థలు, శిక్షణ సంస్థలు చాలా వెలిశాయి. షార్ట్టర్మ్ కోర్సుల నుంచి రెండేళ్ల కోర్సుల వరకు.. అమీర్పేట (హైదరాబాద్) నుంచి ఐఐఎంల వరకు పలు విద్యాసంస్థలు ఈ కోర్సులను అందిస్తున్నాయి.

సెల్ఫ్ లెర్నింగ్ :

డేటా సైంటిస్టులుగా ఎదగడానికి చాలా స్కిల్స్ అవసరం. నైపుణ్యాలు పెంపొందించుకోవడం అనేది నిరంతరం జరగాలి. పలు ఇన్స్టిట్యూట్స్ డేటాసైన్స్ పేరుతో కోర్సులు అందిస్తున్నాయి. వీటికంటే ఆన్లైన్ విధానంలో మూక్స్ ద్వారా లేదా సొంతంగా నేర్చుకోవడం మేలని నిపుణులు సూచిస్తున్నారు. ప్రస్తుతం ఇంటర్నెట్లో నేర్చుకోవడానికి ఎన్నో బ్లాగులు, ఎంతో విలువైన కంటెంట్ ఉచితంగా లభిస్తోంది. వీటిని ఉపయోగించుకోవచ్చని సూచిస్తున్నారు.

కొన్ని వెబ్సైట్లు
అనలిటిక్స్ విద్య
కోర్సెరా ఎడెక్స్ ఉడాసిటీ
డేటాసైన్స్ సెంట్రల్

తార్కిక ఆలోచన ఉంటే..

ప్రస్తుతం వ్యాపార నిర్వహణ మొత్తం ఆన్లైన్లోకి మారిపోతోంది. మరోవైపు డేటా భారీగా ఉత్పత్తి అవుతోంది. ఈ డేటా వ్యాపార విస్తరణకు కీలకంగా మారుతుండటంతో సంబంధిత మానవ వనరులకు డిమాండ్ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో మున్ముందు కూడా డేటా సైంటిస్టు కెరీర్ ఆశాజనకంగా ఉండే అవకాశముంది. బ్యాంకింగ్ రంగం నుంచి చిల్లర వర్తక వ్యాపారం వరకు.. డేటాసైన్స్ను విరివిగా ఉపయోగిస్తున్నారు. తార్కిక ఆలోచనా సామర్థ్యం ఉన్నవారు డేటా సైంటిస్ట్ కెరీర్ను ఎంపికచేసుకోవచ్చు. కంప్యూటర్ సైన్స్/మ్యాథమెటిక్స్/స్టాటిస్టిక్స్ల్లో గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన వారు డేటా సైంటిస్టులుగా రాణించొచ్చు.


# డెంటిస్ట్ కెరీర్ కు ఉన్నత మార్గాలు...

సమాజంలో దంత సమస్యలు పెరుగుతున్న కొద్దీ... ప్రస్తుతం డెంటిస్ట్ (దంత వైద్యం) కెరీర్.. జనరల్ సర్జన్‌లకు ఏమాత్రం తీసిపోకుండా సాగుతోంది.
%దీుజఊ్ష్టుు%దీంతో బ్యాచిలర్ ఆఫ్ డెంటల్ సర్జన్ (బీడీఎస్) కోర్సులో చేరాలనుకునే విద్యార్థుల సంఖ్య పెరుగుతోంది. దంత సమస్యలు పెరగడం, డిమాండ్‌కు సరిపడా డెంటిస్టులు అందుబాటులో లేకపోడంతో బీడీఎస్‌కు డిమాండ్ పెరిగింది. ఈ నేపథ్యంలో.. డెంటిస్ట్‌గా మారేందుకు అందుబాటులో ఉన్న కోర్సులు.. ప్రవేశాలు.. ఉన్నత విద్య.. దంత వైద్య రంగంలో కెరీర్ స్కోప్‌పై స్పెషల్ ఫోకస్...

బైపీసీ విద్యార్థులు నీట్ ద్వారా బీడీఎస్ కోర్సులో చేరొచ్చు. బ్యాచిలర్ ఆఫ్ డెంటల్ సర్జన్(బీడీఎస్) కోర్సును పూర్తి చేసినవారు దంత సంబంధిత వ్యాధులకు చికిత్సలను అందిస్తారు. వీరిని డెంటిస్ట్‌లుగా వ్యవహరిస్తారు. డెంటిస్ట్‌లు దంతవ్యాధుల నుంచి సంరక్షణ, దంత క్షయం, పళ్ల మధ్య ఖాళీలు, చిగుళ్ల సమస్యలు, దంతాల సర్దుబాటు, కృత్రిమ దంతాలు అమర్చడం వంటి సేవలు అందిస్తారు.


బీడీఎస్ :
కోర్సు వ్యవధి ఐదేళ్లు. ఇందులో ఏడాదిపాటు ఇంటర్న్‌షిప్ ఉంటుంది. నాలుగేళ్ల కోర్సు తర్వాత ఇంటర్న్‌షిప్ ప్రారంభమవుతుంది. ఇంటర్న్‌షిప్‌లో విద్యార్థులు హౌస్ సర్జన్‌గా పనిచేయాల్సి ఉంటుంది. ఈ దశలో కాలేజీకి అనుబంధంగా ఉన్న లేదా నిర్దేశించిన హాస్పిటల్‌లో సీనియర్ డాక్టర్ పర్యవేక్షణలో విద్యార్థులు ప్రాక్టికల్ నాలెడ్జ్ పెంచుకుంటారు. హౌస్ సర్జన్సీలో మూడు నెలలుపాటు గ్రామీణ ప్రాంతాల్లోని శాటిలైట్ క్లినిక్స్‌లో పని చేయాల్సి ఉంటుంది.

బోధించే అంశాలు..
అనాటమీ, హ్యూమన్ ఫిజియాలజీ, బయోకెమిస్ట్రీ అండ్ న్యూట్రిషన్, డెంటల్ అనాటమీ, ఎంబ్రీయాలజీ అండ్ ఓరల్ హిస్టాలజీ, జనరల్ పాథాలజీ అండ్ మైక్రోబయాలజీ, డెంటల్ మెటీరియల్స్, జనరల్ అండ్ డెంటల్ ఫార్మాకాలజీ అండ్ థెరపెటిక్స్, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, ఓరల్ పాథాలజీ అండ్ మైక్రోబయాలజీ, పబ్లిక్ హెల్త్ డెంటిస్ట్రీ, ఓరల్ మెడిసిన్ అండ్ రేడియాలజీ తదితర సబ్జెక్ట్‌లను బోధిస్తారు.



ఇంటర్న్‌షిప్ :
ఇంటర్న్‌షిప్‌లో భాగంగా విద్యార్థులు వివిధ రకాల పంటి సమస్యలతో బాధపడుతున్న పేషెంట్లను కలుస్తారు. తద్వారా ఒక వ్యాధికి సంబంధించి అకడెమిక్‌గా నేర్చుకున్న విషయాలు, లక్షణాలను వాస్తవ పరిస్థితుల్లో గుర్తించడం, సదరు వ్యాధికి గురైన రోగులకు సీనియర్లు అందిస్తున్న చికిత్స తీరును పరిశీలించడం ద్వారా పూర్తిస్థాయి డెంటిస్ట్‌కు కావాల్సిన సామర్థ్యాలను అలవరచుకుంటారు. బీడీఎస్ తర్వాత ఉన్నత విద్య పరంగా మాస్టర్ ఆఫ్ డెంటల్ సర్జన్(ఎండీఎస్) కోర్సు అందుబాటులో ఉంది.

ఎండీఎస్ :
బీడీఎస్ పూర్తి చేసిన వారు




మాస్టర్ ఆఫ్ డెంటల్ సర్జన్(ఎండీఎస్) కోర్సు చదివేందుకు అర్హులు. ఇందులో పలు స్పెషలైజేషన్‌స ఉంటాయి. అవి.. ఓరల్ పాథాలజీ అండ్ మైక్రోబయాలజీ, ఓరల్ మెడిసిన్ అండ్ రేడియాలజీ, పబ్లిక్ హెల్త్ డెంటిస్ట్రీ, కన్జర్వేటివ్ డెంటిస్ట్రీ అండ్ ఎండోడెంటిక్స్, పెన్‌డోడెంటిక్స్ అండ్ ప్రివెంటివ్ డెంటిస్ట్రీ, ఆర్థోడెంటిక్స్ అండ్ డెంటో ఫేషియల్ ఆర్థోపెడిక్స్, పరియోడెంటిక్స్, ఓరల్ అండ్ మ్యాక్స్‌ల్లోఫేషియల్ సర్జరీ తదితరాలు. ఎండీఎస్ తర్వాత ఆసక్తి ఉంటే పీహెచ్‌డీ కూడా చేయొచ్చు.

ప్రవేశాలు :
దేశవ్యాప్తంగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్(నీట్)-యూజీలో సత్తా చాటడం ద్వారా బీడీఎస్ కోర్సులో ప్రవేశాలను సొంతం చేసుకోవచ్చు. అలాగే నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్(ఎన్‌బీఈ) నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్)-పీజీలో ప్రతిభ చూపి ఎండీఎస్ కోర్సులో ప్రవేశించొచ్చు.

కెరీర్ అవకాశాలు..
బీడీఎస్ పూర్తి చేసిన వారికి ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో అవకాశాలు ఉంటాయి. ప్రైవేట్ హాస్పిటల్‌లో జూనియర్ డాక్టర్/హౌస్ స్టాఫ్‌గా కెరీర్ ప్రారంభించొచ్చు. తర్వాత అర్హత, అనుభవం ఆధారంగా.. సీనియర్ డాక్టర్, చీఫ్ మెడికల్ ఆఫీసర్/రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ (ఆర్‌ఎంఓ) వంటి హోదాలు పొందొచ్చు. ప్రభుత్వ రంగానికి సంబంధించి పీహెచ్‌సీ, జనరల్ హాస్పిటల్స్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, జిల్లా ఆస్పత్రుల్లో డెంటల్ సర్జన్‌గా కెరీర్ ప్రారంభమవుతుంది. అనుభవం, పనితీరు ఆధారంగా పదోన్నతులు ఉంటాయి. ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌ల్లోని మెడికల్ సర్వీసెస్‌లో కూడా డెంటిస్ట్‌లు అవకాశాలు సొంతంచేసుకోవచ్చు. దీంతోపాటు సొంతంగా ప్రాక్టీస్‌ను ప్రారంభించొచ్చు. మెడికల్ సాఫ్ట్‌వేర్ కంపెనీలు, ఫార్మాస్యూటికల్ పరిశ్రమలు, పరిశోధన సంస్థల్లో అవకాశాలు ఉంటాయి. టీచింగ్‌పై ఆసక్తి ఉన్నవారు బోధనా రంగంలో స్థిరపడొచ్చు. మెడికల్ కాలేజ్/ఇన్‌స్టిట్యూట్‌లలో క్లినికల్ అసిస్టెంట్/క్లినికల్ ట్యూటర్‌గా కెరీర్ ప్రారంభించవచ్చు.

నైపుణ్యత ఉండాలి...
నైపుణ్యతపైనే దంత వైద్యుల కెరీర్ ఆధారపడి ఉంటుంది. కాబట్టి విద్యార్థులు కోర్సులో చేరిన తొలిరోజు నుంచే థియరీతోపాటు క్లినికల్ నాలెడ్జ్‌పై ఎక్కువగా దృష్టిపెట్టాలి. సబ్జెక్ట్‌పై పట్టు పెంచుకోవాలి. తద్వారా ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. నైపుణ్యతను పెంచుకోవడమే ధ్యేయంగా క్లినికల్ స్కిల్స్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి.



ఇంటర్‌నషిప్‌లో నిరంతరం వార్డుల్లో పర్యటించి వివిధ రకాల వ్యాధులతో బాధపడుతున్న పేషెంట్లను పరిశీలించాలి. తద్వారా క్లినికల్ నాలెడ్జ్ పెరుగుతుంది. నైపుణ్యత అలవడుతుంది. వృత్తిలో భాగంగా రోగులతో మాట్లాడటం, వారిలో నమ్మకం కలిగించడం ప్రధానం. కాబట్టి విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్‌ను పెంపొందించుకోవాలి. డెంటిస్ట్‌గా రాణించాలంటే ఎండీఎస్ కోర్సు చేయడం తప్పనిసరి.

ఈ స్కిల్స్ తప్పనిసరి :
సేవా దృక్పథం, ఓర్పు, ఆత్మ విశ్వాసం, ఏకాగ్రత
దృఢ చిత్తంతో వ్యవహరించగలగడం
నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం
కమ్యూనికేషన్ స్కిల్స్
కష్టపడే మనస్తతత్వం
కొత్త విషయాలను నేర్చుకోవాలనే ఆసక్తి

## కెసిఆర్ ని ప్రజలు నమ్మరు ఈ సారి ప్రభుత్వం కి ఓటమి ఖాయం

## బీజేపీ అభ్యర్థిదన్ పాల్ సూర్యనారాయణ





నిజామాబాద్, నవంబర్18(సూర్య న్యూస్) నిజామాబాదు నగరం లోని 24 వ డివిజన్ లో గాయత్రీ నగర్ లోని గాయత్రి మందిరం నుండి బీజేపీ అభ్యర్థి దన్ పాల్ సూర్యనారాయణ ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతు నిన్న కెసిఆర్ ఏమి మాట్లాడారో అతనికే తెలియదు అన్నారు రాష్ట్రం లో కల్వకుంట్ల అరాచకాలు ఎక్కువైన్నాయి కేంద్రంలో మోదీ ప్రభుత్వం అవినీతి లేని పాలనా అందచేస్తుంది అన్నారు నగర అభివృద్ధి అని చెప్పుకునే నేతలు ఒక్కసారి డివిజన్ లోకి వెళ్తే తెలుస్తది అన్నారు షబ్బీర్ అలీ కామారెడ్డి లో చెల్లని రూపాయి నిజామాబాదు లో చెల్లుతాద అని అన్నారు అట్టడుగు ప్రజల కోసం బీజేపీ ప్రభుత్వం పని చేస్తుంది అన్నారు నగరం లో దన్ పాల్ లక్ష్మి భాయ్ విట్టల్ ట్రస్ట్ ఎన్నో సేవ కర్యక్రమాలు చేసింది అన్నారు కరోనా సమయం లో నేను స్వయానా ప్రజల తో కలసి వారి కష్టాల్లో పలుపంచుకున్న అన్నారు పేద వారి ఆడబిడ్డల కోసం పెళ్లిళ్లకు పుస్తెమట్టెలు,ఉచిత భోజనం,ఎవరైనా పేద విద్యార్థుల కోసం ఉన్నత చదువు గురించి కొంత మంది విద్యార్థి, విద్యార్థుల కు నా ట్రస్ట్ అండగా నిలుస్తుంది అన్నారు ఒక్క సారి నాకు అవకాశం ఇవ్వండి కమలం గుర్తు కు ఓటేసి నన్ను భారీ మెజార్టీ తో గెలిపించాలని అన్నారు మీ సేవ కుడిగా మీ మధ్యలో ఉంటా అన్నారు ఈ సందర్బంగా కాలోని మహిళలు, యువకులు ఘన స్వాగతం పలికారు ఈ కార్యక్రమం లో స్థానిక కార్పొరేటర్ ఇప్పకాయల సుమిత్ర కిషోర్,డివిజన్ నాయకులు కస్తూరి కృష్ణ,ఫ్లోర్ లీడర్ గోపిడి స్రవంతి రెడ్డి,నాగోళ్ళ లక్ష్మి నారాయణ, శ్రీపాల్ చారి, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మజార్టీతో గెలిపించండి

## .. పార్టీ మండల పార్టీ మండల అధ్యక్షుడు

## విజయ్‌కుమార్‌రెడ్డి

బాన్సువాడ ప్రతినిధి, నవంబర్ 16(సూర్య మేజర్‌న్యూస్): నసురుల్లాబాద్ మండల ప్రజలు హస్తం గుర్తుకు ఓటు వేసి బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఏనుగు రవీంధర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని నసురుల్లాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆయన గురువారం కాంగ్రెస్ నాయకులతో కలిసి మండలకేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాట్లాడుతూ చేతి గుర్తుకు ఓటు వేసి బాన్సువాడ నియోజకవర్గం అభ్యర్థి ఏనుగు రవీందర్‌రెడ్డిని గెలిపించాలని గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో అద్భుతంగా ఉందని ఓటర్లకు వివరించారు. స్త్రీలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ తదితర పథకాలతో ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, ప్రజలకు మేలు చేరుతుందని ఆయన ఓటర్లకు వివరించారు. కాంగ్రెస్‌ను గెలిపించుకుంటేనే మన బతుకులు బాగుపడతాయని గుర్తించి ప్రతి ఒక్కరు హస్తం గుర్తుకే ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అరిగే సాయిలు, మైనార్టీ మండల అధ్యక్షులు యూసుఫ్, మండల ప్రధాన కార్యదర్శి శివప్రసాద్, సీనియర్ నాయకులు సాయగౌడ్, మాజీ సర్పంచ్ శాంతయ్య, మాజీ ఎంపీటీసీ శంకర్‌నాయక్, భోదనం గంగారం, అయినాల లింగం, అల్లం హన్మండ్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు భారీ సంఖ్యలో ప్రచారంలో పాల్గొన్నారు.

# ఆర్మూర్ నియోజకవర్గంలో..

# బిఆర్ఎస్ ఖేల్ ఖతం.. దుకాణం బంద్...







### అన్ని సామాజిక వర్గాల ప్రజలను

### మోసం చేసిన జీవన్ రెడ్డి..

### -అన్ని గ్రామాల కుల సంఘాలకు

### ఫోన్ పే చేస్తానని మోసం చేసిన ఎమ్మెల్యే

### అభివృద్ధి అంటేనే కాంగ్రెస్ పార్టీ

### కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొద్దుటూరు వినయ్

### కుమార్ రెడ్డికి నీరాజనం....

### -భారీ ఎత్తున మంగళహారతులతో

### మహిళలు స్వాగతం పలికారు...

నిజామాబాద్, నవంబర్ 16(సూర్య న్యూస్) ఆర్మూర్ నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో భాగంగా ధర్మోరా,మందాపూర్,లక్నాపూర్,వెంకటాపురం,మెట్టు గ్రామాల ప్రజలు, భారీ ఎత్తున మహిళలు మంగళహారతులతో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి కి ఘన స్వాగతం పలికారు. ప్రతి గ్రామలలో కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతు తెలుపుతూ, పూల వర్షంతో ఘన స్వాగతం పలికినారు. ఈ గ్రామాల ప్రజలకు పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి తన పైన ఇంత అభిమానం ఉన్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు . ధర్మోరా,మందాపూర్,లక్న పూర్,వెంకటాపూర్ మెట్టు గ్రామాల ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. రెండు వారాలలో టిఆర్ఎస్ ప్రభుత్వం, ఆర్మూర్ నియోజకవర్గ బి ఆర్ఎస్ ఎమ్మెల్యే ఖేల్ ఖతాం... దుకాణం బంద్.. అని అన్నారు. ఆర్మూర్ నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తూ, చేతు గుర్తుకే ఓటు వేసి గెలిపిస్తామని అన్నారని తెలిపారు. ఈ ఆర్మూర్ ఎమ్మెల్యే అన్ని సామాజిక వర్గాల ప్రజలను మోసం చేశాడని,ప్రతి గ్రామంలో అన్ని వర్గాల వారు చెప్పడం జరిగిందని అన్నారు. %ళి%ఆర్మూర్ నియోజకవర్గంలోని అన్ని కుల సంఘాల కమ్యూనిటీ హాళ్ల కోసం డబ్బులు ఇస్తానని, ఇప్పుడే ఫోన్ పే ద్వారా కొడతానని , ఐదు సంవత్సరాలు గడిచిన డబ్బులు ఇవ్వలేదని వివిధ గ్రామాల సంఘ పెద్ద మనుషులు చెప్పారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ప్రజలు ఘన స్వాగతం పలుకుతున్నారని పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే 6 గ్యారంటీలను 60 రోజుల్లో అమలు చేస్తుందని తెలిపారు. మహిళలకుఉచిత బస్సు ప్రయాణం, ప్రతినెల 2500 రూపాయలు, వృద్ధప్య పింఛన్లు 4000వేలు,ఉచిత కరెంట్, రైతులకు పంటకు 15000 , వివరంగా 500 బోనస్ ఇవ్వబడుతుందని తెలిపారు. రెండు లక్షల ఉద్యోగాలు, విద్యార్థులు పైసలు కోసం రుణాలు ఇస్తామని ఆయన అన్నారు. ఆర్మూర్ నియోజకవర్గంలోని ప్రతి కుటుంబంలో ఉన్న ఓట్లను కాంగ్రెస్ పార్టీకి, హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి వివిధ గ్రామాల ప్రజలను కోరారు.

# అన్న గెలుపు కోసం చెల్లెలు ప్రచారం...







నిజామాబాద్, నవంబర్ 16 )సూర్యా న్యూస్)నిజామాబాద్ అర్బన్ నుంచి పోటీ చేస్తున్న బిగల గణేష్ గుప్తా గెలుపు కోసం,గణేష్ గుప్త సోదరీమణులు వాణి, రాణి గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు .టిఆర్ఎస్ చేసిన అభివృద్ధిని వివరిస్తూ భారీ మెజార్టీతో గణేష్ గుప్తాను గెలిపించాలనికోరారు. గంగస్థాన్ లో ,ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.